విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

వైసిపి పతనానికి టైం స్టార్ట్ అయ్యింది

- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: వైసిపి పతనానికి టైం స్టార్ట్ అయిందని, సైకో పాలనకి సెండ్ ఆఫ్ చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరించారు. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సుబ్బానాయుడు ఆధ్వ ర్యంలో ఆదివారం కావలి తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. రెండో రోజు కూడా కావలి నియోజకవర్గంలో నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో కావలి కార్యాలయం వద్ద భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు. సుబ్బానాయుడుని బయటకు రావద్దంటూ గృహ నిర్బంధం చేసిన నేపథ్యంలో నియోజకవర్గంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి కార్యాలయం వద్ద బైఠాయించి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ మా అధినేత, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం ఉన్న మహెూన్నతమైన వ్యక్తిని నిన్నటి రోజున అరెస్టు చేయడం బాధాకరమైన విషయంగా పరిగణించారు. చిన్న మచ్చ కూడా లేనటువంటి చంద్రబాబు పై ఇటువంటి నేరారోపణలు చేయడం వైసిపి దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. ఎఫ్ఐఆర్ లో పేరే లేకుండా అరెస్టు ఎలా చేశారని ప్రశ్నించారు? జగన్మోహన్ రెడ్డి దొంగ కాబట్టి అందరిని దొంగలుగా చేయాలని ఇటువంటి చర్యలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఒకవైపు, మరోవైపు లోకేష్ ప్రజాదరణ పొందుతున్న విషయాన్ని జీర్ణిం చుకోలేక కుట్రపన్ని ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. నిన్నటి రోజున అరెస్టుచేసి 72 సంవత్సరాల వయసున్న చంద్ర బాబుని 24 గంటలసేపు వాహనాలలో తిప్పడం దారుణం అన్నారు. ఈరోజు మనం చట్టాలు, రాజ్యాంగాలతో సంబంధంలేని ప్రభుత్వ పాలనను చూస్తున్నా మన్నారు. తమ అరెస్టులకు బెదిరింపులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే రోజులు పో యాయని, రాబోయే రోజుల్లో ఒక్కొక్కరికి పూర్తి సినిమా చూపిస్తామని హెచ్చరించారు. పోలీసులను నీ గుమస్తాలుగా ఉపయోగిం చుకోవడం మానుకోవాలని జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు. సైకో మైండ్ సెట్ తో రాష్ట్ర ప్రజలను అధోగతి పాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.

నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 34వ వార్డుకు చెందిన ఎవరూ లేని ఒక అభాగ్య వృద్ధురాలు కాంతమ్మ కు ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఆదివారం 3 నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు బియ్యం, పప్పులు, ఉప్పులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి కి చెందిన అమ్మ చారిటీస్ కన్వీనర్ టి.శేషగిరి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ ఆపద్బాంధవ మధు చేసున్న సేవలు అమోఘమని, ఎవరూ లేని అనాథలను ఆదరించడం చాలా గొప్పవిషయమని పేర్కొన్నారు. అదేవిధంగా మా అమ్మ చారిటీస్ ద్వారా ఆ వృద్ధురాలుకి ప్రతి నెల బి.పి.కి సంబంధించిన మందులకు అయ్యే ఖర్చు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

కామాక్షితాయికి వెండి హారం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల ఆలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ గౌరీపెద్ది భరద్వాజ్ శ్రీమతి శ్రేయస దంపతులు మరియు కుమార్తె చిరంజీవి ఇషా మయూక శ్రీ స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణం మరియు సామూహిక కుంకుమార్చన నందు వాడుక నిమిత్తం సుమారు 47000 విలువైన వెండి పళ్లెం మరియు వెండిహారం భక్తి తో సమర్పించారు. ఈ సందర్భముగా దేవస్థాన ఛైర్మన్ శ్రీ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడుదంపతులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావఝుల గిరికృష్ణ దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దాతలను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.

పోరాటం చెయ్యాలనుకుంటే.. మమల్ని ఆపడం ఎవరి తరం కాదు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు పార్టీ ఆఫీస్‌లో జరిగే నిరాహార దీక్షకు కోటంరెడ్డి నీ అడ్డుకున్న పోలీసులుహౌస్ అరెస్ట్ పోలీసుల కళ్లుగప్పి గోడ దూకిపార్టీ6ఆఫిస్‌కి వెళ్ళిన కోటం రెడ్డి కోటంరెడ్డి ఇంట్లోనే ఉన్నారని ఆయన ఇంటి వద్దే పహారా కాసిన బాలాజీ నగర్ పోలీసులు దీక్షకు వెళ్ళలనుకుంటే నన్ను ఆపేది ఎవ్వరు అంటూపార్టీ ఆఫిసకి వెళ్ళిన కోటంరెడ్డి చంద్రబాబు అరెస్ట్‌కి నిరసనగా మాజీ మంత్రి నారాయణ తో కలిసి నిరాహార దీక్షలో కూర్చున్న కోటంరెడ్డి.మరోసారి పోలీసు వలయం నుంచి తప్పించుకున్న కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డితన వ్యూహాలతో పోలీసులనుఉక్కిరి బిక్కిరి చేస్తున్న ఎట్టకేలకుదీక్షశిబిరానికి చేరుకున్నారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం బాలాజీ నగర్ లోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు వలయం నుంచి తప్పించుకున్నారు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కునిరసనగా జిల్లాటీడీఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష కు వెళ్ళడానికి వీల్లేదంటూ పోలీసులు కోటంరెడ్డి నీగృహనిర్బంధంచేశారు. దీంతో ఎలాగైనా దీక్ష చేయాలన్న ఆలోచనతో పోలీసుల కళ్లు కప్పి వారి వలయం నుంచి తప్పించుకున్నారు. గతంలో కూడా కోటంరెడ్డి ఇలానే పోలీసుల కళ్ళు కప్పి కార్యక్రమం చేశారు. దాంతో కోటంరెడ్డి వేసే వ్యూహాలు అర్థం కాక పోలీసులు ఉక్కిరి బిక్కిరి అయ్యితలలు పట్టుకుంటున్నారు. చివరికి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం లో పాల్గొని నిరాహార దీక్ష చేశారు.

పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

---- శాశ్వత అన్నదాన పథకానికి విరాళాలు ----

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది .శ్రీవార్లకు ఉదయం గం.4 అభిషేకం, గం.10.30. కి కళ్యాణో త్సవం, మరి యు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానా ర్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణల తో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీ పాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది మరి యు చిట్వెల్ వాస్తవ్యులు నరిశెట్టి లక్ష్మీ సాత్విక్ శ్రీస్వామి వారి నిత్యాన్నదాన పథకానికి మహారాజ పోషకులుగా రూ. 1,00,000/- (అక్ష రాల ఒక లక్ష రూపాయలుమాత్రమే) మరియు గూడూరు వాస్తవ్యులు దుర్వాసులకామేష్ ధర్మపత్ని వెంకట మంజు ప్రీతి గార్లు స్వా మివారి నిత్యాన్నదన పథకానికి రాజ పోషకులుగారూ50,116/- (అక్షరాల యాభై వేల నూటపద హార్లు)విరాళంగా అంద జెసారు.ఆలయ పాలక వర్గ చెర్మన్, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్ష ణలో భక్తులకు అన్ని సౌకర్యాల ను కల్పించడం జరిగింది.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి

---- కమిషనర్ వికాస్ మర్మత్ ----

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్య లకు పరిష్కారం పొందాలని కమిషనర్ వికాస్ మర్మత్ పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం డాక్టర్.ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాల యంలో కమీషనర్‌ను కలిసి సమ స్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలి పారు. అందుకున్న సమస్యలను త్వరితగతిన శాశ్వత పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషిచేస్తా మని కమిషనర్ తెలిపారు.

భోజనాల బిల్లులు చెల్లింపుల్లో అన్నీ అనుమానాలే

బిల్లులు నేరుగా సరఫరా దారులకే చెల్లించాలి - ఎంహెచ్ఓ పేరుతో రూ.లక్షల చెక్కులు ఎందుకు ఇచ్చినట్లు
రూ.1.97కోట్లు పక్కదారి పట్టినట్లేనా - స్వాహాపర్వం వెనుక ఎవరెవరు ఉన్నారు - సమాధానం దొరకని ప్రశ్నలెన్నో
- కలెక్టరు దృష్టి సారించాలని పలువురి డిమాండ్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థలో సంచలనం సృష్టించిన వరద నిధుల స్వాహాపర్వంలో సమాధానం దొరకని ప్రశ్నలెన్నో ఉన్నాయి. 2021 నవం బరులో నెల్లూరు నగరాన్ని వరదలు ముం చెత్తాయి. వరద బాధితులను ఆదుకోవాలనే సదుద్దే శ్యంతో కలెక్టరు నిధుల నుంచి నెల్లూరు నగరపాలక సంస్థకు రూ.4 .50కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇందులో వరద బాధితులకు భోజనం అం దించేందుకే రూ.1.97కోట్లు ఖర్చు పెట్టినట్లు లెక్కలు చూ పారు. భోజనాల కోసం ఇంత ఖర్చు పెట్టారా అని అందరూ గుడ్లు తేలేశారు. భోజనాల బిల్లుల చెల్లిం పులో అవకతవకలు చోటు చేసుకు న్నాయని ఇటీవల ఆడిట్ అధి కారులు తేల్చారు. ఎంహెచ్ఓ నుంచి రూ.1.43కోట్లు రికవరీ చేయా లని ఆడిట్ అధికారులు సిఫారసు చేశా రు. ఆడిట్ అధికారుల సిఫార సులు సంచలనం సృష్టించాయి. అయితే భోజనాలబిల్లుల చెల్లింపువ్యవ హారంలోఎన్నోఅనుమానాలున్నాయి.

సరఫరా దారులకు నేరుగా బిల్లులు ఎందుకు చెల్లించలేదు : ఎక్కడైనా కాంట్రాక్టర్లకు పని చేసిన తర్వాత నేరుగా వాళ్లకే బిల్లులు చెల్లిస్తారు. అయితే వరద బాధితులకు భోజనం సరఫరా చేసిన క్యాటరింగ్ సంస్థలకు వారిపేరుతో చెక్కులు ఇవ్వలేదు. నేరుగా క్యాష్ ఇచ్చినట్లు కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. క్యాటరింగ్ సంస్థలు కూడా జీఎస్టీ బిల్లులు ఇవ్వలేదు. బిల్లుల్లో జీఎస్టీ నెంబరు కూడా పొందుపం చలేదు. భోజనాలు సరఫరా చేసినట్లు చెబుతున్న క్యాటరింగ్ సంస్థల వారు కూడా జీఎస్టీ బిల్లులు ఇవ్వక పోవడం గమనార్హం.రూ.లక్షల్లో టర్నోవర్ చేసే సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ చెల్లించాలి. ఈ బిల్లులపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భోజనాలు సరఫరా చేసిన వారికి నేరుగా బిల్లులు చెల్లించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

ఎంహెచ్‌వో పేరుతో చెక్కులు ఎందుకు ఇచ్చినట్లు: సాధారణంగా ఒక ఉద్యోగికి అడ్వాన్స్ రూపంలో నిధులు ఇవ్వాలంటే కొన్ని నిబంధన లున్నాయి. ఆఉద్యోగి జీతానికి పదిరెట్లు అడ్వాన్స్ రూపంలో ఇవ్వాలి. అంటే ఎంహెచ్ ఓజీతం ఉదాహరణకు రూ.70వేలు ఉంది అనుకుంటే ఆయనకు అడ్వాన్స్ సుమారు రూ.7లక్షలు ఇవ్వాల్సి ఉంది. నిబంధనలకు తిలోదకాలిచ్చి రూ.1.97 కోట్లు అడ్వాన్స్ రూపంలో ఇచ్చారనే దానిపై కార్పొరేషన్ అధికారుల వద్ద సమాధానం లేదు. అడ్వాన్స్ అంటే ముందస్తు చెల్లింపు. వరదలు సంభవించినప్పుడే రెండు మూడు రోజుల్లోనే లేదా ఒక వారంలోపు అడ్వాన్స్ ఇవ్వాల్సి ఉం టుంది. అయితే వరదలు సంభవించి పున రావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత నాలుగు రోజులకు కార్పొరేషన్ ఎంహెచ్ ఓ కు మొదటి చెక్కు ఇచ్చారు. ఎంహెచ్ ఓ లెక్కలు చెప్పినట్లు 2021 సంవత్సరం నవంబరు 19 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు పునరా వాస కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఆయా తేదీల మధ్య ఆయనకు అడ్వాన్స్ నిధుల చెక్కులు ఇవ్వాలి. అయితే ఆయనకు అడ్వాన్స్ నిధుల చెక్కులు ఒకసారి పరిశీలిస్తే నవంబరు 22వ తేదీ రూ. 20లక్షలు చెక్కు ఇచ్చారు. అదే ఏడాది అంటే 2021 డిసెంబరు 18వ తేదీన రూ.70లక్షలు, డిసెంబరు 24వ తేదీన రూ.50లక్షలు ఇచ్చారు. 2022 జనవరి 31వ తేదీన రూ,57. 38లక్షలు చెక్కు ఎంహెచ్ ఓ పేరుతో ఇచ్చారు. పునరావాస కేంద్రాలు ఎత్తివేసిన తర్వాత ఎంహెచ్ ఓ పేరుతో చెక్కులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయన పేరుతో నేరుగా రూ.లక్షల చెక్కులు ఇవ్వడం వెనుక ఎవరి హస్తం ఉందనేదానిపై అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.

వరద నిధులు వ్యయంపై విచారణ నిర్వహించాలి: 2021 నవంబరులో వచ్చిన వరదలకు పునరావాస కేంద్రాల్లో బాధితులకు భోజనం సరఫరా చేయడంలో నిధులు గోల్‌మాల్ అయ్యాయని, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించాలని బిజెపి సీనియర్ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. రూ.1.43 కోట్లు రికవరీ చేయాలని సాక్షాత్తు ఆడిట్ అధికారులే సిఫారసు చేశారని ఆయన గుర్తు చేశారు. అసలు మొత్తం వ్యవహారంపై కలెక్టరు దృష్టి సారించి విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద సాయం కింద ఇచ్చిన రెండు వేల రూపాయల వ్యవహారంలో కూడా సమగ్ర విచారణ నిర్వహించాలని ఆయన కోరారు.

గీతాంజలి గ్రీన్ పోర్ట్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి: పట్టణానికి చెందిన గీతాంజలి డెవలపర్స్ నూతనంగా గీతాంజలి గ్రీన్ పోర్ట్ సిటీ పేరుతో నూతన వెంచర్ ను ప్రారంభించారు. గుడ్లూరు మండలం తెట్టు-రామాయ పట్నం రోడ్డులోని గీతాంజలి గ్రీన్ పోర్ట్ సిటీ లే-అవుట్ నందు ఆదివారం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో హాజరైన శ్రేయోభిలాషులు, మిత్రులు వారికి శుభాకాం క్షలు తెలి యజేశారు. అనంతరం గీతాంజలి డెవలపర్స్ వారు మాట్లాడుతూ గీతాంజలి డెవలపర్స్ ప్రారంభించినప్పటి నుండి ఎన్నో చోట్ల వెంచర్స్ వేయడం జరిగిందని, ప్రతి చోట కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. నుడా అప్రూవల్ తో, కాలు ష్యానికి దూరంగా, ఆహ్లాదకర వాతావరణంలో రామా యపట్నం పోర్టుకు సమీపంలో ఈకొత్త వెంచర్‌ను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. పోర్టు సమీపంలో రాబోతున్న ప్రాజె క్టులు, అభివృద్ధి గురించి వారు వివరించారు.

తిరుపతి జిల్లా ఎంఈఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరిగా దూడల పెంచలయ్య మాదిగ

విశాలాంధ్ర - రాపూరు: ఎస్.వి.యూనివర్సిటీ క్యాంపస్, తిరుపతిలో జరిగిన తిరుపతి జిల్లా మాదిగ ఉద్యోగ సమాఖ్య సమావేశంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ చొర వ తో,ఎంఈఎఫ్ జాతీయ అధ్య క్షులు శ్రీనివాస్ రావు మాదిగ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అ ధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ తిరుపతి జిల్లా నూతన కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శి (జెనరల్ సెక్రటరీ) గా దూ డల పెంచలయ్య నుఎన్నిక చేసి నందుకు వారికీ దూడల ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసు కొన్నారు.ఈ సందర్భంగా దూడ ల మాట్లాడుతు నన్ను నమ్మి జి ల్లా ప్రధాన బాధ్యతలు అప్పచెప్పి మరింత బాధ్యత పెంచారని ఇంకా నుండి ఎంఆర్పిఎస్ మాతృ సంస్థతో పాటు అన్ని అను బంధ సంస్థ నాయకులతో సమ న్వయ పరుచుకొని ఎన్ని కష్టా లు వచ్చిన మాదిగజాతి అభి వృద్ధి కోసం ముందుకు పోవడా నికి ఏ మాత్రం వెనకాడనని అ దేక్రమంలో నియోజకవర్గాల స్థా యి నుండి జిల్లా స్థాయి వరకు ఎంఆర్ పిఎస్ నాయకులతో పా టు అనుబంధ సంఘం నాయ కులు కూడా నాకు సహకరించ గలరని నెనుసహకరిస్తారని దూడల పెంచలయ్య మాదిగ తెలియజేసారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

జిల్లా మహాజనసభలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅల్లంసురేష్ బాబు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లాలోని అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ముందుకు సాగి సమస్యలపై నినదించాలని ఏపీ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు సూచించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఏపీ రెవెన్యూ అసోసియేషన్ భవన్ ఆవరణంలో జిల్లా స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాజన సభజరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏపీజేఏసీ అమరావతి అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఓవి ప్రసాద్ తోపాటు ఏపీ కాంట్రాక్టు మరియు ఔట్సో ర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లంసురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కింద స్థాయిలో అతి తక్కువ వేతనానికి సమయపాలన లేకుండా కూడా పనిచేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులు సమస్యలను పక్కన పెడితే ముందు సంఘాన్ని బలోపేతం చేసుకుని తర్వాత సమస్యలపై నినదించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సూచించారు. జిల్లాస్థాయిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్రస్థాయిలో జేఏసీని బలోపేతం చేసుకుని రాష్ట్ర సంఘం ద్వారా సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా ముందుకు సాగాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకుసూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఎన్నికలకు వెళుతున్న నేపథ్యంలో క్రింది స్థాయిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సాధకబాధకాలు కూడా పరిగణలోనికి తీసుకుని వేతనాలు పెంచాలన్నారు. వేతనాలు పెంపుతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యో గులకు కూడా ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నికోరారు. అలాగే తక్కువ వేతనానికి పనిచేస్తున్న చిరుద్యోగులకు ప్రభుత్వ పథకాలు అన్నిటిని వర్తింప చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అక్టోబర్ మాసంలో రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయబోయే మహాజన సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అసోసియేట్ చైర్మన్ శరత్ బాబు మాట్లా డుతూ ప్రభుత్వాలు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలతో పాటు చిన్న ఉద్యోగులు అయిన ఔట్సోర్సింగ్ ఉద్యో గులను కూడా పట్టించుకోవడంలేదని ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో ఉద్యోగుల ఆగ్రహావేశాలకు లోను కావలసి వస్తుందని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ జెఏసి అమరావతి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఒంగోలు జిల్లా జేఏసీ చైర్మన్ పి వేణు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమస్యలు పరిష్కారమయ్యే మార్గం కనబడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏకతాటిపై తెచ్చి సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ అని తెలిపారు. జేఏసీ బలోపే తానికి అన్ని జిల్లాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరు ఏకమై సమస్యలపై పోరాడుతున్న జేఏసీకి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా కమిటీ ప్రతినిధులు మస్తానయ్య, ఆనంద్ బాబు, రాజేష్, కృష్ణ, జలేంద్ర, బాలాజీ, మహేష్ బాబు ,వెంకటేష్, రాధమ్మ విజయ్ కుమార్ పెద్ద ఎత్తున ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఉపాధ్యాయురాలుకి ఉత్తమ టీచర్ అవార్డు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరులోని గుడ్ షప్పర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో30 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవం కలిగి టీచర్‌గా పనిచెస్తున్న సయ్యద్ ఆరీఫా వేల మందికి విద్యా బుద్ధులు నేర్పించి, రాపూరు మండలంలో అందరి మన్ననలు పొందుతున్న ఆరీఫా ఉపాధ్యా యురాలే కాకుండా,వార్డు సభ్యురాలుగా, సచివాలయ కన్వీనర్‌గా మరియు ఎస్సి,ఎస్టీ, బిసి,మైనా రిటీ యు నైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా సేవలందస్తు ఆరీఫాకు ఆదివారం తిరుపతి జిల్లా బాల యపల్లి లో జరిగిన టీచర్స్ డే ఫంక్షన్లో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డుతో సత్కరించారు.

టిడిపి అభిమానులు రాపూరు ఆర్టీసి వద్దకు రండి: కొండ్లపాడి

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం టీడీపీ క్లస్టర్ 3 పరిధిలోని నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జులు తెలుగు దేశంపార్టీ అభిమానులు ప్రతి ఒక్కరు సోమవారం ఉదయం 6 గంలకు రాపూర్ ఆర్టీసీ ప్రాంగణంకుచేరు కోవాలని టీడీపీ నాయకులకు మనవి పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినప్పటికి ప్రతి టిడిపి నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొనాలని తిరుపతి పార్ల మెంట్ ఉపా ధ్యాక్షులు కొండ్లపూడి రాఘవ రెడ్డి తెలియజేసారు.

మాజీమంత్రి పొంగూరు నారాయణ రెండో రోజు హౌస్‌అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ప్రభుత్వ, పోలీసుల తీరుపై సున్నితంగా హెచ్చరించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ కేవలం కక్ష పూరితంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడును అరెస్ట్ చేశారని దీనిని, ప్రజలు గమనిస్తున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి పొంగూరు నారాయణ సున్నితంగా హెచ్చరించారు. నిరాహారదీక్షలకు టీడీపీ అధిష్టానం పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ టీడీపీ నేతలను అరెస్ట్‌లు చేపడుతున్నప్పటికీ నిరసన హెూరు హీటెక్కుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం నెల్లూరులోని తన నివాసంలో మాజీ మంత్రి నారాయణను పోలీసులు రెండు రోజు కూడా హౌస్ అరెస్ట్‌చేశారు. ఈ సందర్భంగా నారాయణ మీడియాతో మాట్లా దారు. అటు ప్రభుత్వతీరును, ఇటు పోలీసుల చర్యలను నారాయణ తీవ్రంగాఖండించారు. చంద్రబాబు నాయుడు వైపే న్యాయం నిలుస్తుందన్నారు. ఎప్పుడో కేసునుఇప్పుడుఅరెస్ట్ చేయడంఏమిటని ఆయనప్ర శ్నించారు. ప్రజలు 2024లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికితగినబుద్ధి చెబుతారని చెప్పారు.రానున్నది టీడీపీయే అని తెలుసుకుని ఆయన లండన్వెళ్లిపోయి ఇక్కడ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.టీడీపీ పాపులారిటీ తగ్గించేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సమాజంలో నిరసన తెలియజేసే హక్కు అందరికీ ఉందని తెలిపారు.

రద్దు చేసిన మెమో పాసింజర్ రైలులను పునరుద్ధరణ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : బిటిఏజిల్లా ప్రధానకార్యదర్శి చిట్టేటి రమేష్ ఆద్వర్యంలో నెల్లూరు నుండి తడ వరకు ప్రయాణిస్తూ ఉద్యోగం చేసుకుంటున్నఉద్యోగ,ఉపాధ్యాయులు నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ని కలిసి రద్దు చేసిన పాసింజర్ రైలు లను పునరుద్ధరణ చేయాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చిట్టేటి రమేష్ మాట్లాడుతూ కరోనాఆంక్షలువలన గతరెండు సంవత్సరాలనుండి పాసింజర్రైలులను రద్దు చేయడం జరిగింది.కరోన ఆంక్షలు తొలగి ప్రజలు దైనందిన జీవితంలో సజావుగా సాగుతున్న తరుణంలో ఇంకా పాసింజర్ రైలు లను పునరుద్ధరణ చేయకపోవడం బాధాకారం.ప్రతిరోజునెల్లూరునుండి చెన్నైవరకుఉద్యోగులు,వ్యాపారులు, హాస్పిటల్కోసం వెళ్ళే వారు వందలాది మందిప్రయాణికులుఉన్నారువారందరినిదృష్టిలోపెట్టుకోనిరద్దుచేసిన బిట్రగుంట చెన్నై ఫాస్ట్ పాసింజర్, గూడూరు విజయవాడపాసింజర్ అంతకుముందురద్దుచేసిన పాసింజర్ లనుఅన్నిం టిని పునరుద్ధరణ చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యుల కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై ఎంపీ ఆధార ప్రభాకర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జరగబోయే పార్లమెంటు సమావేశాలు కు వెళ్లిన ప్పుడు రైల్వే మంత్రితో మాట్లాడి పునరుద్ధరించేలా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో వేణుగో పాలరెడ్డి,కిరణ్,,రత్నయ్య,, అంకయ్య,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రజలకు ఆధ్యాత్మికత అవసరం

విశాలాంధ్ర - ముత్తుకూరు: ప్రజలకు సంక్షే మంతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసర మని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పెడతా పోలూరువడ్డీ పాలెంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనం తరం దువ్వూరు వారి పాలెంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తు న్నామని, అలాగే ప్రతి ఒక్కరు ప్రశాంతత, క్రమశిక్షణ కలిగి ఉండా లని ఉద్దేశంతో వారికి అవసరమైన టువంటి ఆధ్యాత్మికత కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వ ర్యంలో ఆలయాల నిర్మిస్తున్నా మన్నారు. అందులో భాగంగానే పెడతా పోలూరు లోని వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి 10 లక్షల రూపా యలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. దువ్వూరు వారి పాలెం లో స్థానిక నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, జంగారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కోదండరా మస్వామి ఆలయాన్ని ప్రతిష్ట చేయడం జరిగిందన్నారు. ఆధ్యాత్మికత వల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని, అలాగే ప్రతి కుటుంబం ఆధ్యాత్మికత ను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీపీ గండవరం సుగుణ, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొ రేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, నాయకులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, కోటారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దువ్వూ రు కోదండరామిరెడ్డి, దయాకర్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, వేణుంబాక వెంకట శేషాద్రి రెడ్డి, బాలకృష్ణారెడ్డి, అన్నా బత్తిన శేషాచలపతి, పాముల సీనయ్య, సర్పంచులు అన్నాబత్తిన కృష్ణవేణి, హారతి, మస్తానమ్మ, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- జనసేన యువ నేత సిద్దు

విశాలాంధ్ర - కావలి: భారత రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని, అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదని, పవన్ కళ్యాణ్ జోలికొస్తే సహించమని జనసేన యువ నేత సిద్దు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరగాల్సిన పార్టీ పీఏసీ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశం నిమిత్తం శనివారం విజయవాడకు బయలుదేరిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని బేగంపేట ఎయిర్‌పోర్ట్ లోనే టేకాఫ్ కాకుండా పోలీ సులు అడుకోవడం దుర్మార్గమన్నారు. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ కి రావాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక వీసాలు, పాస్‌పోర్ట్‌లు ఇవ్వవలసిన పరిస్థితిని తీసుకువస్తున్నారన్నారు. రోడ్డు మార్గం ద్వారా కాన్వాయ్ లో మంగళగిరి వస్తుంటే అనుమంచిపల్లి దగ్గర పోలీసులు పవన్ కళ్యాణ్ ని అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. పోలీస్ వ్యవస్థ అనేది ఎందుకు ఉంది? ప్రజలను కాపాడడానికా? అని ప్రశ్నించారు. జలియన్ వాలాబాగ్ హత్యాకాండ అలాంటి సందర్భాలలో బ్రిటిష్ వారు చేసిన రూలింగ్ ని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్‌కి ఆంధ్ర రాష్ట్రంలో తిరిగే స్వేచ్ఛ కూడా లేదా? అని జనసేన పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి అయితే ఏదైనా చేసేయొచ్చు అని భావిస్తున్నారా? అన్నారు. వైసిపి పార్టీని ఖండించడమే కాకుండా బలమైన పోరాటాలు చేయవలసిన పరిస్థితిలు కనిపిస్తున్నాయన్నారు. జనసేన పార్టీని ఎన్ని రకాలుగా అనగదొక్కాలని చూసిన అంతకంటే అత్యధిక బలంతో పుంజుకొని మీ వైసీపీ పార్టీని తుంగలోకి తొక్కి 2024లో అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ వస్తే జనసైనికులు పోలీస్ స్టేషన్ల ను ముట్టడించడం, ధర్నాలు చేయడం, రోడ్ల మీదకు వచ్చే పరిస్థితులు వస్తాయన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసు వారు ప్రభుత్వానికి తెలియ జేయవలసిందిగా కోరుతున్నామని, లేనియెడల జనసేన పార్టీ తరఫున పోరాటాలు చేయడానికి కూడా సిద్ధమని సిద్దు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి చంటి, అశోక్, చక్రి, మాధవ్, సురేష్, సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్స్ ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌లు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఇంటర్నేషనల్ హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగపట్నం సుబ్రహ్మణ్యం ప్రముఖ కార్డియాలజిస్ట్, ఫార్మర్ డైరెక్టర్ వైస్ ఛాన్సలర్, సిమ్స్ యూనివర్సిటీ, తిరుపతి వారు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్స్ నందు 6వ తరగతినుంచి 10 వ తరగతి వరకు చదువుచున్న 501 మంది విద్యార్థిని విద్యార్థులకు సెక్షన్‌ల వారీగా 1, 2, 3లకు 2500, 2000, 1000మొత్తము (9,18,500-00)రూపాయలు స్కాలర్‌షిప్ ప్రశంసా పత్రములు ఇచ్చుట ,వారిని ప్రోత్సహించుట కొరకు విద్యా భిలాషుల అభిప్రాయాలను వ్యక్త పరుచుటకు ముఖ్య అతిథిగా విక్రమ సింహపురి వైస్ ఛాన్సలర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి గారు విచ్చేయుదురు, పెద్దలు విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మీ సలహాలను, సూచనలను తెలియజేయవలసినదిగా మనవి, టౌన్ హాలు,నెల్లూరు,నందు సెప్టెంబర్ 12వ తేది మంగళవారం ఉదయం 9గంటలకు విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రముఖులతో అందజేయడంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు కల్పం రమేష్, ఉద్దండి అమరలింగం, అచ్యుత తిరుమల రాజు ,జడపల్లి రాజారావు, చేజర్ల సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

భారత రాజ్యాంగం మీద జరిగిన దాడి - పోలంరెడ్డి దినేష్ రెడ్డి అరెస్ట్ పట్ల పోలీసుల దురుసుతనం
జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు:మాజీ ముఖ్యమంత్రిటిడిపిజాతీయఅధ్యక్షులు చంద్రబాబు నాయుడు6అరెస్ట్ దుర్మార్గంఅని ఈ అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని జిల్లా అధికార ప్రతినిధి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారుపాలన చేతకాక సైకో మాదిరిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం ఎటువంటి మచ్చలేని చంద్రబాబు నాయుడుని ఒక్క రోజు అయినా అరెస్ట్ చేయాలని చేసిన ప్రయత్నమే ఈ అక్రమ అరెస్ట్ అని తెలిపారుఇది మనఅధినాయకుడు మీద జరిగిన దాడి మాత్రమే కాదు రాష్ట్ర భవిష్యత్తు మీదజరిగినదుర్మార్గపుదాడిఅందరం కండించాలి అనితెలిపారు. చంద్రబాబు నాయుడుఅక్రమఅరెస్టునుప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసనకార్యక్రమాలు చేపట్టిన కోవూరునియోజకవర్గ టిడిపి ఇంచార్జీ పోలంరెడ్డిదినేష్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసినతీరు తీవ్ర అభ్యంతరకరం అనిఇందుకు పోలీసు శాఖా బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,కొడవలూరు మండల పార్టీ అధ్యక్షుడుఅమరేంద్రరెడ్డి ఇందుకూరు పేటమండల అధ్యక్షుడు రావేళ్ళ వీరేంద్ర,విడవలూరు మండలపార్టీ అధ్యక్షుడుచెముకుల శ్రీనివాసులు,సుజిత్రెడ్డి, తలారితిరుపాల్, వికాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

రోగికి విజయవంతంగా చికిత్స

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరుకు చెందిన 33 ఏళ్ల హెచ్ఐవి రోగికి, చెన్నైలోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అయిన, ప్రశాంత్ హాస్పిటల్‌లో విజయవంతంగా చికిత్స అందించినట్లు ఆ వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ జి. ప్రశాంత్ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగి శ్వాసకోస సమస్యతో బాధపడే వారని తెలిపారు. అలాగే పలు ప్రాణాంతక వ్యాధుల సమస్యతో బాధపడే వారు అని తెలిపారు. ఆరోగికి నిపుణులైన వైద్య బృందం ఆధ్వ ర్యంలో వైద్య సేవను అందించినట్లు తెలిపారు. దాంతో ఆరోగి కోలుకున్నట్లు తెలిపారు. అత్యంత క్లిష్టమైన అనారోగ్య సమస్యలకు సైతం తమ వైద్యశాలలో చికిత్సలను అందించడంలో సామర్ధ్యం చాటుకున్నట్లు తెలిపారు. ఈ33ఏళ్ల రోగి నెల్లూరు నగరంలోని పలు విద్యశాలల్లో ఆరోగ్య పరిస్థితిపై చూపించుకున్నారని తెలి పారు. అయినప్పటికీ ఆరోగి కోలుకోలేదని, దాంతో మెరుగైన వైద్యం కోసం తమను సంప్రదించారని తెలిపారు. ఇది ప్రగతిశీల శ్వాసకోస తీవ్రమైన వ్యాధిగా తమ గుర్తించామని తెలిపారు. అను మానిత ఊపిరితిత్తుల వ్యాధి కారక సెకండరీ అక్యూట్ రెస్పిరే టరీ డిస్ట్ డిస్ట్రెస్స్ సిండ్రోం యొక్క తాత్కాలిక రోగానిర్ధారణ చేయబ డిందని తెలిపారు. అతనికి తక్షణ చికిత్స అవసరమని నిర్ధారించి అవసరమైన చికిత్సను అందించామని తెలిపారు. తమ వైద్యశాఖలో ఉన్న అత్యంత వైద్య విభాగాలు, మిషన్‌లు, నిపుణుల వైద్య బృందంచే వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

యానాదుల రాజకీయ భేరి మహసభలో రాపూరు సంఘం

విశాలాంధ్ర - రాపూరు: గుంటూరులోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడి యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన యానుదుల రాజకీయ భేరి మహసభకు వేంకటగిరి నియేజక వర్గం రాపూరు మండల యానుదుల ఉద్యోగ సంఘా నాయకులు సంఘనాయకులు గుంటూరు లో జరిగిన యానాదులు రాజకీయభేరి బహిరంగ సభలో రాపూరు మండలం ఉద్యోగ,రాజకీయ యానాదుల సంఘ పెద్దలు భూపతి జయరామయ్య, పెంచల నర్సయ్య, సుబ్రమణ్యం, నీల్లు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయం పోస్ట్ ఆఫీస్ సెంటర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో రవి స్వీట్స్ ఎదుట అతివేగంగా ఎక్సెల్ మీద వెళుతూ బాలుడి సైకిల్‌ను గుద్దాడు అక్కడ ఉన్నవారు గట్టిగా కేకలు పెట్టగా ద్విచక్ర వాహనం ఆపకుండా మరింత వేగంగా వెళ్లి పాత రిజిస్టర్ ఆఫీస్ ఎదుట మరొకరిని గుద్ది ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని అతివేగంగా ఢీకొట్టారు. ఎక్సెల్ ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయింది. ద్విచక్ర వాహన దారుడు, యాక్సిడెంట్ అయిన వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని అటుగా వెళుతున్న పట్టణ ఎస్సై హనీఫ్ తన సిబ్బందితో కలిసి తన వాహనంలో, మరొక ఆటోలో ఎక్కించుకొని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా తయారుచేయండి: కమిషనర్

ఎన్నికల అధికారులతో కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్నికల విధులకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం సమీక్షించారు. కార్యాలయంలోని డాక్టర్. ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో భాగంగా స్పెషల్ సమ్మరి రివిజన్-2024, 117-నెల్లూరు సిటీ నియోజకవర్గం నందు తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి గాను సమీక్షించారు. అందులో భాగంగా మరణాలు, డబల్ ఎంట్రీలు, ఫేక్ ఓటర్లు, అందుబాటులో లేకపోవడం, శాశ్వతంగా చిరునామా మారడం వంటి సదరు ఫిర్యాదుల విషయంలో పోలింగ్ బూత్ ల అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు వారి పరిధిలో వున్న సూపర్వైజర్లు, బి.ఎల్.ఓ. ల వద్ద పూర్తి డేటా ఉండేలా సంసిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఒకే ఇంట్లో 10 మంది ఓటర్లు ఉండటం, ఎపిక్ కార్డులో వయస్సు 100 సంవత్సరాలుగా నమోదై ఉండటం, ఇంటి నెంబర్. 00000 గా నమోదై ఉండటం వంటి ఓటర్ జాబితాలోని తప్పులను సమగ్రంగా విచారణ జరిపి పై నివేదిక లను అధికారులకు సమర్పించి వారి అదేశముల ప్రకారము తదుపరి చర్యలకు కొరకు వుంచవలసినది గా కమిషనర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలో కీలక ఆధారలైన ఫారంలు 6,7,8 (చేర్పులు, తొలగింపులు, మార్పులు) పూర్తి ఆధారాలు తో ఆన్లైన్ నమోదు చేయాలని కమిషనర్ ఆదేశిం చారు. వివిధ రాజకీయ పార్టీలు లేవనెత్తిన సమస్యలను చర్చించి పరిష్కారానికి అవసరమైన సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ఓటర్ల ఫార్మ్స్ అన్నీ ప్రత్యేకంగా పరిశీలించి, పూర్తి విచారణ అన ంతరమే జాబితాలో సవరణలు చేయాలని ఆదేశించారు. ఓటరు ఫారాలు పెండింగులో లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను సమర్పిం చాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ లు దేవి కుమారి, నిర్మలా నంద బాబా,శ్రీనివాసులు, దనుంజయరెడ్డి, దశయ్య, ఈ.డి . టి. మాధవి ,చక్రపాణి, సూపర్వైజర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు నియోజక వర్గంలో ఉద్రిక్తత

పెట్రోలు పోసుకున్న టిడిపి కార్యకర్త - అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో రిమాండ్కు పంపిస్తున్నట్లు న్యాయ మూర్తి తీర్పు చెప్పిన వెంటనే స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా అనేక మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఆందోళనకు దిగారు. ఊరేగింపుగా ఎన్టీఆర్ బొమ్మ వద్దకు బయలుదేరిన సందర్భంలో స్థానిక పోలీసులు వారిని పామూరు రోడ్డు కూడలిలో అడ్డుకున్నారు. శాంతి యుతంగా ఆందోళన జరుపుకోమని వారు వెల్లడించారు. ఎన్టీఆర్‌బొమ్మవద్దకు వెళ్లనివ్వ మని తేల్చిచెప్పారు. ఈ సందర్భంలో పామూరు కూడలిలో టిడిపి కార్యకర్త శతాక్షి పెట్రోల్ పోసుకున్నాడు.నిప్పంటించు కోవడానికి సిద్ధపడ్డారు. ఇది గమనించిన పోలీ సులు అతని అడ్డుకొని ఆప్రమాదం నుంచి అతని తప్పించారు.టిడిపి నాయకులు కూడా అతనిని అడ్డుకు న్నారు. పోలీ సులు అధికసంఖ్యలో వచ్చి టిడిపి జనాన్ని కదల నివ్వకుండా చర్యలు చేపట్టారు.జనాన్ని చెదర గొట్టారు.

ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అరెస్ట్: నియోజకవర్గంలో ఎలాంటి శాంతి భద్రతలకు తావు ఇవ్వకుండా కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నాగేశ్వరరావును ముందస్తుగా ఆదివారం తెల్లవారుజామునే గృహ నిర్బంధం చేశారు. ఆయనను బయటికి వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నాగేశ్వరరావు స్వగ్రామమైన బడేవారిపాలెంలో ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది నాగేశ్వరావు అరెస్టు చేస్తుంటే విడిపించుకునేందుకు మహిళలు పోలీసులకు అడ్డుపడ్డారు. ఈ సందర్భంలో ఒక మహిళ స్పృహ తప్పి పడిపోయింది.ఆమెను ఒక కానిస్టేబుల్ మెడపట్టి గట్టిగా నెట్టడంతో ఆ జనంలో ఊపిరాడక సొమ్మసిల్లి పడి పోయింది.ఆ సంఘటన గమనించిన నాగేశ్వరరావు ఆ మహిళను హుటాహుటిన తన వాహనంలో వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఇంటూరి నాగేశ్వరరావును అరెస్టు చేసి వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇది ఇలా ఉండగా మధ్యాహ్నం నుంచి టీడీపీ కార్యకర్తలు పలు ప్రాంతాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.

దీక్షా శిబిరం ఏర్పాటు: టిడిపి శాంతియుత నిరసనలో భాగంగా మధ్యాహ్నం నుంచి పార్టీ కార్యాలయం వద్ద దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పామూరు జంక్షన్‌లో మానవ హారం : చంద్రబాబు నాయుడుకు రిమాండ్ విధించడం పట్ల టిడిపి కార్యకర్తలు ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో పామూరు జంక్షన్ వద్ద మానవహారం నిర్మించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తమ నిరసనను శాంతియుతంగా తెలియజేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎమ్మార్పీస్, ఎంఎస్పీ నేతలు

విశాలాంధ్ర - కావలి: చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని తీవ్రంగా ఖండిస్తు న్నామని ఎమ్మార్పీస్, ఎంఎస్పీ నేతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల పై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఎంఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ అక్కిలగుంట ఏసు మాదిగ అధ్యక్షతన ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జీ సూరిపాక వాసుదేవరావు మాదిగ మాట్లాడుతూ పాలకులు ఎవరైనా కక్ష్య పూరిత అప్రజా స్వామిక, నియంతృత్వ వైఖరిలను విడనాడి, రాజ్యాంగ ప్రజాస్వామ్య సూత్రా లకు లోబడి పని చేయాల న్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నామని, పాలకులు ఎవరైనా అప్రజాస్వామిక, నియంతృత్వ వైఖరిలను విడనాడాలని, ఇలాంటి పోకడలు మాను కోవాల న్నారు. నాడు దళతుడైన డాక్టర్ సుధాకర్ పై వ్యవహరించిన తీరు, నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు వరకు చూస్తే రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని, దీన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందని, ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోచిపాతల వేంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ మహిళా ఇన్చార్జీ గేరా జానకి, ఎమ్మా ర్పీఎస్‌మండలకన్వీనర్ బి.మనోహర్, ఎమ్మార్పీఎస్ టౌన్‌అధ్యక్షులు మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

- భార్యకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కావలి : రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెంది, భార్యకు తీవ్ర గాయాలు అయిన సంఘటన కావలి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముసునూరు జాతీయ రహదారిపై జరిగింది. కావలి రూరల్ మండలం కొత్త సత్రం గ్రామానికి చెందిన పాముంజి చిన్నశేషయ్య (70), భార్య గోవిందమ్మతో కలిసి తన టీవిఎస్ ఎక్సెల్ పై బిట్రగుంట చెరువు వద్ద చేపలకు వెళ్లి అక్కడ చేపలు లేకపోవ డంతో తిరిగి వస్తున్న సమయంలో ముసునూరు సమీ పంలోని మాగుంట పార్వతమ్మ లేఅవుట్ వద్ద నెల్లూరు నుండి ఒంగోలుపోవు రోడ్‌లో గుర్తు తెలియని వాహనం దీకొనడంతో చిన్న శేషయ్యకు బలమైన రక్తగాయాలై అక్కడికక్కడే చనిపోయి నట్లు, అతని భార్య గోవిందమ్మకు రెండు చేతులకు, రెండు కాళ్లకు బల మైన దెబ్బలు తగిలినట్లు, గోవిందమ్మను చికిత్స నిమిత్తము నేషనల్ హైవే అంబులెన్స్ వారు కావలి గవర్న మెంట్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించినట్లు ఆదివారం పిర్యాదు చేశారు. పిర్యాదు అందు కున్న రూరల్ ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి, శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కావలి గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపట్లఅవగాహన కలిగి ఉండాలి: డా.కె.కల్యాణి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శ్రీవత్స చెస్ట్ అండ్ చిల్డ్రన్స్ క్లినిక్. నెల్లూరు, కమ్యూనిటీ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం, అల్లూరులోని రామకృష్ణ పీజీ కళాశాల నందు మెగా ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.చిరంజీవి, ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్ కె.కళ్యాణి పాల్గొని మాట్లా డుతూ ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండి, వ్యాధుల బారిన పడకుండా చూసుకో వాలని, ముఖ్యంగా ఈకాలంలో అతిసారం, జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటిపట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలిపారు. ఈవైద్యశిబిరం నందు ఊపిరితిత్తులకు సంబంధించి, చిన్న పిల్లలకు సంబంధించి వంద మంది వైద్య సేవలు ఉపయోగించుకున్నారు. ఈ శిబిరం నందు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలియజేసే పి.ఎఫ్.టి పరీక్ష, బీపీ, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్లను సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యు.ఏ అల్లూరు మండల సభ్యులుఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం నందు పి.హెచ్.పి జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, అల్లూరు మండల నాయకులు ఓ.మస్తానయ్య, ఎం.దయాకర్ రావు, డి.విజయ్ కుమార్, ఆర్.వెంకయ్య, ఎంసాయినాథ్సింగ్,వై.వెంకట్రావు,షేక్ బషీరు ఎం. విక్రమ్, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 40వ వార్డు లో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటించారు. వార్డులోని ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీది ప్రసాద్, కనపర్తి రాజశేఖర్, మండలి కృష్ణారావు, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బలిజ భవనంకు శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ నూతనంగానిర్మించబోవు నెల్లూరు జిల్లా బలిజభ వనం కునగరశాసనసభ్యులు డాపి. అనీల్ కుమార్‌మాజీ మంత్రి, ఎమ్మెల్సీసి. రామచంద్రయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మించబోవుబలిజ భవనశంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు పెద్దలు, బలిజ సోదరులందరికీ ధన్యవాదాలు, అలాగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామచంద్రయ్యకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. నగర శాసనసభ్యు నిగా బలిజ సోదరులకు ఎల్లప్పుడూ నా వంతు సహాయసహకారాలు అందిస్తూ, అండగా వుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ ఇన్‌ఛార్జి గణేశం వెంకటేశ్వర్లురెడ్డి, ఏ.పి. ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డ్కెరెక్టర్ కొణిదల సుధీర్, నగల పాలక సంస్థ కోఆప్షన్‌సభ్యులు చాట్లన రసిం హారావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు వందవాశి రంగా, సూరిశెట్టి నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: చేతి వృత్తి కళాకారులకు ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకాన్ని, కుమ్మర ప్రజలు వినియోగించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బెజవాడ ఆదిశేషయ్య కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుతగా వృత్తిదారులకు నూతన టెక్నాలజీతో కూడిన ట్రైనింగ్ ఇస్తారనితెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకి రుణాలు కూడా ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఏ. వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చెడిపోయిన బోరింగ్ - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఐదవ వార్డు ఎస్టీ కాలనీలో కొన్ని నెలల నుండి చేతి బోరింగు చెడిపోవడంతో ప్రజలు నీటికి పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని పోయినప్పటికీ పరిష్కారం కాలేదు. మున్సిపల్ వాటర్ కూడా సక్రమంగా సరఫరా కాకపోవడంతో సుమారు 50 కుటుంబాల ప్రజలు ఈ చేతి బోరింగు నీళ్లనే వాడుకుంటుంటారు. ఇప్పుడు ఇది చెడిపోవడంతో నీటికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చెడిపోయిన చేతిబోరింగ్‌ను వెంటనే రిపేరు చేయాలని, మున్సి పాలిటీ కుళాయిల ద్వారా సక్రమంగా నీటిని సరఫరా చేయాలని, సిపిఎం పార్టీ కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వై కృష్ణమోహన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

విశాలాంధ్ర - వలేటివారిపాలెం : ఆదివారం, కందుకూరు నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపట్ల, కందుకూరు నియోజ కవర్గంలో రెండో రోజు కూడా నిరసనలు కొనసాగుతున్నాయి.ఈరోజు తెల్లవారుజామున కూడా బడేవారిపాలెంలోని ఇంటూరి నాగేశ్వరరావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లోంచి బయటకు రావద్దంటూ నోటీసులు ఇచ్చారు. అయితే నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి, పోలీసులను అడ్డుకొని నాగేశ్వరావు గారిని ఇంట్లో నుంచి బయటకు తీసుకువచ్చారు. తర్వాత పక్కనే ఉన్న పామూరు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.అక్కడ పోలీసులకు, పార్టీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయ కులను పక్కకు నెట్టేసి, నాగేశ్వరావు గారిని అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కందుకూరు పోలీస్ స్టేషన్కు తరలిస్తున్నట్లు ముందుగా సమాచారం ఇచ్చి, తర్వాత నాటకీయ ఫక్కీలో వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్కు తరలించారు. విషయం తెలుసు కున్న పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. నాగేశ్వరావు గారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తిస్తున్నారు. మరోవైపు వలేట "వారిపాలెం, లింగసముద్రం మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు వందల సంఖ్యలో పోలీస్ స్టేషన్కు తరలివచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు.

కందుకూరులో పార్టీ ఆఫీస్ దగ్గర....: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తో పాటు భారీ సంఖ్యలో నాయకులు దీక్షకు కూర్చున్నారు. అంతకుముందు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ సీనియర్ నేత కంద్రా మాల్యాద్రితో పాటు పలువురు నాయకులు పూలమాలవేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. మరోవైపు పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు.